నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | RANGAREDDY | పేజీలు : 12 PAGES


త్వరలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీళ్లిస్తాం

మహేశ్వరం వరకు మెట్రో రైలును విస్తరిస్తామని హామీ


మహేశ్వరం, కందుకూరు మండలాల్లోని 60 గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున నిధులు

జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు చెరో రూ. 25 కోట్లు

మీర్‌పేట, బడంగ్‌పేట కార్పొరేషన్లకు చెరో రూ.50 కోట్లు

తుమ్మలూరు హరితోత్సవ సభలో సీఎం కేసీఆర్ వరాల జల్లు

లోపలి పేజీల్లో..



సీఎం కేసీఆర్‌తో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి మాటామంతి..



### బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్

సీఎం కేసీఆర్ సభ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. జనం పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. వరాలు ప్రకటిస్తున్నప్పుడు ప్రజల కరతాళ ధ్వనులతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. మంత్రి సబితారెడ్డి పలు విజ్ఞప్తులు చేయడం.. సీఎం స్పందించి ఇంటి ఆడబిడ్డగా అడిగినవన్నీ ఇవ్వాల్సిందేనని పేర్కొంటూ.. అదనంగా మరిన్ని హామీలు, వరాలు ఇవ్వడంతో ప్రజలు, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది.

# దారులన్నీ పూలతేరులై..

## హరిత విజయాన్ని ప్రశంసించిన సీఎం కేసీఆర్



**రంగారెడ్డి జిల్లాకు సీఎం కేసీఆర్** వరాల జల్లు కురిపించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహేశ్వరం మండలంలోని తుమ్మలూరులో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొన్న ఆయన.. అర్బన్ ఫారెస్ట్ పార్కులో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు సాగు నీరు అందించి తీరుతామని స్పష్టం చేశారు. మెట్రో రైలును మహేశ్వరం వరకు విస్తరిస్తామని హామీ ఇచ్చారు. మహేశ్వరానికి మెడికల్ కాలేజీని మంజూరు చేస్తామని చెప్పారు. 65 గ్రామపంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున స్పెషల్ ఫండ్ నిమిత్తం వెంటనే మంజూరు చేస్తూ జీవో జారీ చేస్తామన్నారు. జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు చెరో రూ.25 కోట్లు, బడంగ్‌పేట, మీర్‌పేట కార్పొరేషన్ మున్సిపాలిటీలకు రూ.50 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పల్లెలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా పచ్చదనమే కనిపిస్తున్నదని చెప్పిన సీఎం.. దారులన్నీ పూలతేరులై.. అంటూ సాగిన ఓ కవి స్పందనను గుర్తు చేశారు.

-రంగారెడ్డి, జూన్ 19 (నమస్తే తెలంగాణ)





## విద్యారంగంలో విప్లవాత్మక ప్రగతి

కేజీ టూ పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్య

మన ఊరు-మన బడితో మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ పాఠశాలలు


విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం


వికారాబాద్ జిల్లాకు 33 గురుకుల పాఠశాలలు మంజూరు

నేటి నుంచి ప్రభుత్వ స్కూళ్లలో రాగి జావ

మన ఊరు-మన బడిలో భాగంగా పూర్తైన 23 స్కూళ్లు నేడు ప్రారంభం

7లో..





అవార్డులు అందుకుంటున్న కొడంగల్ మున్సిపల్ కమిషనర్,సాలిప్పలబాటతండా సర్పంచ్..

## హరిత పురస్కారం

పచ్చదనంలో మెరిసిన కొడంగల్ మున్సిపాలిటీ, సాలిప్పలబాటతండా గ్రామం

అవార్డులు ప్రదానం చేసిన అటవీశాఖ మంత్రి అల్లోళ్ల ఇంద్రకరణ్‌రెడ్డి

పరిగి/కొడంగల్, జూన్ 19: జిల్లాలోని కొడంగల్ మున్సిపాలిటీ, పరిగి మండలంలోని సాలిప్పలబాటతండాకు హరితహారం పురస్కారాలు లభించాయి. కొడంగల్ మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికకాగా, సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎన్విరాల్‌మెంట్ అధికారి భరత్ అవార్డులను అందుకున్నారు. మున్సిపాలిటీకి మరో అవార్డు దక్కడంపై ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్, సిబ్బందిని అభినందించారు. అలాగే, పల్లె ప్రకృతి వనంలో మొక్కలను పెంచడంతో పరిగి మండలం సాలిప్పలబాటతండా పురస్కారానికి ఎంపిక కాగా, సర్పంచ్ డేగావత్ సాలి, పంచాయతీ కార్యదర్శి పోలిమోని మొగులయ్య ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు.